


www.jananinadam.com

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను.

**సంప్రదించాల్సి నెంబర్**

**9550100197,9490111460**

సంపుటి: 1 సంచిక: 263 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | గురు వారం 03-04- 2025 | పేజీలు : 8 | వెల : రూ.2.00



తెలుగు రాష్ట్రాల్లో..

## ఎండల తీవ్రత

**క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**

హైదరాబాద్, ఏప్రిల్2 : వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. అక్కడక్కడా వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నా ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువగా ఉంటోంది. వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగు తాయని ఐఎండీ అంచనా వేసింది.

2వ పేజీలో...



2వ పేజీలో...

కంచె గచ్చిబౌలి భూముల్లో నేటి దాకా

## ఎలాంటి పనులు చేయొద్దు..

**రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్: కంచె గచ్చిబౌలి భూముల్లో గురువారం వరకు ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ప్రభుత్వం గతేడాది జీవో 54 తీసుకువచ్చిందని.. దాని ద్వారా 400 ఎకరాలను టీజీఐఐసీకి అప్పగించారని తెలిపారు.



2వ పేజీలో...

నియంత్రణ రేఖ దాటిన

## పాకిస్థాన్ ఆర్మీ..

ఫైరింగ్‌ను తిప్పికొట్టిన

## భారత బలగాలు

న్యూఢిల్లీ: కశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వద్ద పాకిస్థాన్ ఆర్మీ హద్దులు దాటింది. పూంచ్ జిల్లాలో పాక్ ఆర్మీ ఈ దుశ్చర్యకు పాల్పడింది. కాల్పులు జరిపిన పాక్ ఆర్మీ చర్యలను భారత్ తిప్పికొట్టింది. ఏప్రిల్ ఒకటో తేదీన కృష్ణ ఘాటీ సెక్టార్ వద్ద పాక్ ఆర్మీ నియంత్రణ రేఖ దాటడం వల్ల మైన్ బ్లాస్ట్ అయినట్లు భారతీయ సైనిక బలగాలు వెల్లడించాయి.




అసెంబ్లీలో రేవంత్ వ్యాఖ్యలపై

## 'సుప్రీం' ఆగ్రహం..

**సీఎంను హెచ్చరించాలని న్యాయవాదికి సూచన..!**

**ఢిల్లీ,:**తెలంగాణ అసెంబ్లీలో ఎవరు పార్టీ మారినా ఉప ఎన్నికలు రావు అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. పార్టీ ఫిరాయింపులపై కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి మారినా ఉప ఎన్నికలు రావంటూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేసిన విషయం తెలిసిందే. విచారణ సందర్భంగా పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది సుందరం సీఎం ప్రకటనను బెంచ్‌కు చదివి వినిపించారు. 'గౌరవనీయులైన స్పీకర్ సర్ తమరి ద్వారా నేను ఒకటి చెప్పదలుచుకున్న. ఎవరైతే సభ్యులున్నరో వాళ్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఏ ఉపఎన్నికలూ రావు. వారు కోరుకున్నా ఉపఎన్నికలు రావు. అటోళ్లు ఇటొచ్చినా, ఇటోళ్లు అటుపోయినా ఉపఎన్నికలు రావు' అంటూ వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. దీనిపై జస్టిస్ గవాయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సభలో ఇలా చెప్పి.. సీఎం పదో షెడ్యూల్‌ను అపహాస్యం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. తాను సీఎం తరఫున హాజరుకాకపోవడంతో ఆ ప్రకటన గురించి వివరించలేకపోతున్నారని తెలిపారు. గతంలోనూ మరో కేసులో సీఎంని మందలించిన విషయాన్ని ధర్మాసనం గుర్తు చేసింది.



మెదక్ జిల్లా ముఖ్యనేతలతో

## కేసీఆర్ భేటీ

**ఆ పార్టీ రజతోత్సవ వేడుకలపై సూచనలు**

ఉత్సాహంగా సిపిఎం

## మహాసభ



2వ పేజీలో...




మధురై : సిపిఎం 24వ అఖిల భారత మహాసభ ఉత్సాహంగా తమిళనాడు మధురైలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభమయ్యాయి. వెణ్మణి అమరవీరులను స్మరించుకుంటూ కళాకారులు గీతాలు ఆలపించారు. వెణ్మణి అమరవీరుల స్మారక పతాకాన్ని కేంద్ర కమిటీ సభ్యులు యు.వాసుకి స్వీకరించి, పార్టీ సెంట్రల్ కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎకె. పద్మనాభన్‌కు అందజేశారు. ఆ తరువాత మహాసభ ప్రారంభ సూచికగా సీనియర్ నేత

హైదరాబాద్, ఏప్రిల్ 2,: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎనుముల రేవంత్ రెడ్డి.. ఇద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలే. ఒకరు ఆంధ్రప్రదేశ్ సీఎంగా పని చేయగా.. మరొకరు ప్రస్తుతం తెలంగాణ ముఖ్య మంత్రి. ఇద్దరూ తమ ఇమేజ్‌తో తమ తమ పార్టీలను అధికారం లోకి తెచ్చినవారే. అయితే ఇద్దరూ భిన్న ధ్రువాల్లాంటి వారు. తాను సీఎం అయ్యాక జగన్ కనీసం ఫోన్ చేసి విష్ చేయలేదని ఆ మధ్య రేవంత్ స్వయంగా చెప్పారు. రేవంత్ గతంలో టీడీపీలో పని చేయ డం.. చంద్రబాబు శిష్యుడనే ముద్ర.. తెలుగుదేశం అనుకూల మీడియా సపోర్ట్ ఉండటం తోపాటు.. జగన్, కేసీఆర్ మధ్య మంచి సంబంధాలు ఉండటమే దీనికి కారణం కావచ్చు.ఇక ఇద్దరి మధ్య సారూప్యతల విషయానికి వస్తే..



2వ పేజీలో...

జగన్ చేసిన తప్పే రేవంత్

## చేస్తున్నారా..?

# తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత



మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే ముమ్ముందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు. సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నా యంటే సూర్యుడి విశ్వరూపం అర్థంచేసుకోవచ్చు. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో

మొదటిపేజీ తరువాయి...

మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కూలర్లు, ఏసిల మోతలు వినిపిస్తున్నాయి. సాధారణం కంటే 2,3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో క్రమంగా ఉష్ణోగ్రతల పెరుగుదల కనినిస్తోంది. తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మంచినీరు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని.. ఎక్కువగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.

# మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

## సమయాన్ని పొడిగించిన యాజమాన్యం

హైదరాబాద్, ఏప్రిల్2: హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిమిషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం



అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

# జగన్ చేసిన తప్పే రేవంత్ చేస్తున్నారా..?

మొదటిపేజీ తరువాయి...

ఇద్దరూ జగమొండిగా పేరు తెచ్చుకున్నవాళ్లే. ఎన్ని ఆటంకాలు వచ్చిన తమకు నచ్చిన పని చేసుకుంటూ ముందుకెళ్లే స్వభావం ఉన్న నేతలే వీరిద్దరూ. అదే వీరి బలం, అదే వీరి బలహీనత కూడా. తాజాగా కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తెలంగాణ వ్యాప్తంగా దుమారం రేపుతున్న వేళ.. రేవంత్ రెడ్డి చేస్తున్న పని జగన్‌ను గుర్తుకు తెచ్చింది. జగన్ అధికారంలో ఉన్నప్పుడు.. మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకొచ్చి.. విశాఖపట్నాన్ని ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా ప్రకటించిన సంగతి తెలిసిందే కదా. మరోసారి అధికారంలోకి వస్తే విశాఖ నుంచే పాలన వ్యవహారాలు చక్కబెట్టాలని జగన్ భావించారని.. అందుకే రుషికొండపై ప్యాలెసులు నిర్మించారని చెబుతుంటారు. ఈ ప్యాలెస్‌ల నిర్మాణం కోసం సముద్రపు ఒడ్డున పచ్చల హారంలా ఉండే రుషికొండకు గుండుకొట్టినట్టుగా చేశారంటూ గతంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టాయి. రుషికొండ ప్యాలెస్ వ్యవహారం ఎన్నికల ప్రచారంలో టీడీపీకి, కూటమికి ఓ అస్త్రంలా పనికొచ్చింది. ఈ వ్యవహారం వైసీపీని ఇరుకునపెట్టింది. విశాఖపట్నంతోపాటు ఉత్తరాంధ్రలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇప్పుడు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలోనూ రేవంత్ రెడ్డి సర్కారు పట్ల జనంలో వ్యతిరేకత కనిపిస్తోంది. న్యూట్రల్‌గా ఉండేవారు సైతం సోషల్ మీడియాలో ఈ విషయమై గళం విప్పుతున్నారు. ఇక బీఆర్ఎస్, బీజేపీ సంగతి చెప్పక్కర్లేదు. కంచ గచ్చిబౌలి ప్రభుత్వ భూమే కావచ్చు.. దానికి హెచ్‌సీయూకి సంబంధం లేని మాట నిజమే కావచ్చు. కానీ ఆ 400 ఎకరాల భూమి కాలక్రమంలో ఓ చిట్టడివిలా మారింది. ఈ చిట్టడివిలో రకరకాల చెట్లు, పక్షులు, వన్యప్రాణులు ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అక్కడ నీటి వనరులు కూడా ఉన్నట్లు వీడియోలను బట్టి తెలుస్తోంది. జేసీబీలు చదును చేస్తున్న ప్పుడు నెమళ్లు రోదిస్తున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి.

# సకాలంలో బకాయిలు చెల్లించని ప్రభుత్వం పై ఎందుకు కేసులు పెట్టకూడదు ? : ఏపి వ్య.కా.సంఘం





అనకాపల్లి : జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 52 కోట్లు ఉపాధి హామీ బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కాశిపురం ముసిడి పల్లి గ్రామాల్లో ఉపాధి కూలిలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ %ా% ఎప్రిల్ 1 నాటికి జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 52 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు సకాలంలో బకాయిలు చెల్లించని సంబంధిత శాఖ పై కూలీలు కేసులు పెట్టుకునే అవకాశం చట్టంలో ఉందని అటువంటి అప్పుడు కూలీలు ఎందుకు ప్రభుత్వం పై కేసులు పెట్టకూడదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు ? ఆ పరిస్థితి రాక ముందే తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం కొత్త పనులకుగాను 7 రూపాయలు పెంచి ఉపాధి కూలీలు పండగ చేసుకోవాలని ప్రభుత్వ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు, మండుటెండలో పని చేస్తున్న కూలీలకు కనీసం టెంట్ సౌకర్యం కూడా కల్పించలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వ ఉందన్నారు. గతంలో తట్టా గునపం పార మంచి నీళ్ళు ట్రావిలింగ్ సమ్మర్ ఎలవెన్సులు ఇచ్చేవారని అవి పూర్తిగా కట్ చేసి 7 రూపాయలు పెంచినట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఉపాధి హామీ శాఖకు పవన్ కల్యాణ్ వంటి వ్యక్తులు మంత్రులు గా ఉండి కూలీలు కష్టాన్ని అర్ధం చేసుకోకపోవడం విచార కరమన్నారు. ఉపాధి హామీ కి లక్ష కోట్లు ఉన్న బడ్జెట్ ను నరేంద్ర మోడీ ప్రభుత్వం దశలవారీగా 62 వేలు కోట్లు కు తగ్గించుకుంటూ వచ్చిందన్నారు. నిత్యావసర ధరలు వీపరీతంగా పెరిగి పోవడం కూలీలకు ఇచ్చే 307 రూపాయలు కూలి ఏ మూలకు సరిపోదన్నారు. 9 వారాలు నుండి బకాయిలు నేటికీ చెల్లించక పోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెటీరియల్ చార్జీలు వీపరీతంగా పెంచేసి కూలీల పొట్టగొ డుతున్నారనిఆగ్రహం వ్యక్తం చేశారు. నేల కాడక పోవడంతో కూలీలు నీళ్ళు మోసుకొని పని చేస్తున్నారని గట్టి నేలకు అదనంగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని బకాయిలు చెల్లింపులు చేయని ప్రభుత్వ పై ఎందుకు కేసులు పెట్టకూడదో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు.

జిల్లా వ్యాప్తంగా బకాయిలు వివరాలు తెలియజేశారు. అనకాపల్లి రూ.31389682 అచ్యుతాపురం రూ.7227847 బుచ్చయ్యపేట రూ.26915651 చీడికాడ రూ.22843501చోడవరం రూ.13757592 దేవరపల్లి రూ.17073173 గోలుగొండ రూ.23707220 కె కోటపాడు రూ.13814255 కశింకోట రూ.14994669 కోటవురట్ల రూ.31911310 మాడుగుల రూ.17230954 మాకవరపాలెం రూ.3220214 మునగపాక రూ.17378909 నక్కపల్లి రూ.29721773 నర్సీపట్నం రూ.21980624 నాతవరం రూ.17770837 పరవాడ రూ.8471920 పాయకరావుపేట 18557763 రాంబిల్లి 19486001 రావికమతం 27299700 రోలుగుంట 27361280 ఎస్ రాయవరం రూ.39584354 సబ్బవరం రూ.19429788 యలమంచిలి రూ.13694708 %ా% మొత్తం బకాయిలు రూ.51,38,05656 గా వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సిపిఎం అఖిల భారత మహాసభ





అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ అధ్యక్షతన ప్రారంభ సభ ఆరంభమైంది. మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు కె.బాలకృష్ణన్ స్వాగతోపన్యాసం చేశారు.

అనంతరం పార్టీ పొలిట్ బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్ కరత్ ప్రారంభోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ.. బిజెపి, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటాన్ని విజయవంతం చేయడానికి, విస్తృత ఐక్యతను నిర్మించడానికి అన్ని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులతో చేతులు కలపడానికి సిపిఎం కట్టుబడి ఉందని పార్టీ పొలిట్ బ్యూరో కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ అన్నారు. వామపక్ష ఐక్యతను బలోపేతం చేయడానికి, వామపక్ష రాజకీయ ప్రమేయాన్ని విస్తరించడానికి ఇది సమయమని పేర్కొన్నారు. నయా–ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాలు మాత్రమే నిరంతర పోరాటం చేస్తున్నాయని వెల్లడించారు. హిందూత్వ నయా–ఫాసిజాన్ని నిరోధించడానికి వామపక్షాలు కూడా సైద్ధాంతిక పోరాటం చేస్తున్నాయని పేర్కొన్నారు. మన దేశంపై సామ్రాజ్యవాద దాడులను వామపక్షాలు కూడా వ్యతిరేకిస్తున్నాయని ప్రకాష్ కారత్ తెలిపారు. సామ్రాజ్యవాద హిందూత్వ కార్పొరేట్ కూటమి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదంతో సన్నిహిత స్నేహం ఉన్న హిందూత్వ–కార్పొరేట్ కూటమికి ప్రతినిధులని ప్రకాష్ కారత్ వివరించారు. డొనాల్డ్ ట్రంప్‌కు స్నేహితుడిమని ఎవరు చెప్పుకుంటున్నారు? గౌతమ్ అదానీ మరియు ముఖేష్ అంబానీలకు సన్నిహిత స్నేహితుడు ఎవరు? ఆర్ఎస్ఎస్‌కు పూర్తిగా విధేయులు ఎవరు? అను మూడు ప్రశ్నలకు 'నరేంద్ర మోడీ, బిజెపి' అనే ఒకే సమాధానం వస్తుందని ప్రకాష్ కారత్ అన్నారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ యొక్క హిందూత్వ ఎజెండాను ముందుకు తీసుకువెళుతోందని, తీవ్రమైన నయా–ఉదారవాద విధానాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అదే సమయంలో ఇది నయా–ఫాసిస్ట్ ధోరణులను కూడా ప్రదర్శిస్తోందన్నారు. ఆర్ఎస్ఎస్ యొక్క ఫాసిస్ట్ ఎజెండాను అమలు చేయడంలో భాగంగా ముస్లిం సమాజాన్ని నిరంతరం వేటాడుతోందని మండిపడ్డారు. మైనారిటీలను లక్ష్యంగా హిందూత్వ సంస్థలు మత అల్లర్లను సృష్టిస్తున్నారని తెలిపారు. వీరికి బిజెపి పాలిత రాష్ట్రాలలో అధికారుల నుండి మద్దతు, సహాయం అందుతున్నాయని తెలిపారు. సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో పాటు సిపిఐ ఎంఎల్ (లిబరేషన్) ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సౌహార్ద సందేశాలను ఇచ్చారు. మదురై ఎంపీ వెంకటేశన్ ధన్యవాదాల తీర్మానంతో ప్రారంభ సభ ముగిసింగి. అనంతరం అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన బిమన్‌బసు, సభకు అధ్యక్షత వహించిన మాణిక్ సర్కార్, ప్రారంభోపన్యాసం చేసిన ప్రకాశ్ కరత్ లతో పాటు సౌహార్ద సందేశాలు ఇచ్చిన నేతలకు ఆహ్వాన సంఘం చిరు సత్కారం చేసింది. అనంతరం వేదికపై నేతలందరూ చేతులు కలిపి అభివాదం తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రతినిధుల సమావేశం ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు.



## నియంత్రణ రేఖ దాటిన పాకిస్థాన్ ఆర్మీ..

మొదటిపేజీ తరువాయి...

ఈ ఘటన తర్వాత ఫైరింగ్ జరిగిందని, పాకిస్థాన్ ఆర్మీ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని భారతీయ ఆర్మీ పేర్కొన్నది. భారతీయ బలగాలు సమర్థవంతంగా ఆ ఫైరింగ్‌ను తిప్పికొట్టినట్లు ఆర్మీ వెల్లడించింది. ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపులో ఉందని, నిశితంగా ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తున్నట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. పాక్ ఆర్మీ కాల్పుల్లో ఎవరూ గాయపడలేదని భారతీయ ఆర్మీ చెప్పింది. లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద శాంతి, సామరస్యాన్ని మెంటేన్ చేయాల్సిన అంశాన్ని డీజీ మిలిటరీ ఆపరేషన్స్‌కు గుర్తు చేసినట్లు భారతీయ ఆర్మీ తెలిపింది. 2021 మీటింగ్‌లో ఇరు వైపుల డీజీ మిలిటరీ ఆపరేషన్స్.. శాంతి స్థాపన కోసం పలు అంశాలను అంగీకరించారని, నియంత్రణ రేఖ వద్ద కాల్పుల విరమణకు కూడా ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆర్మీ గుర్తు చేసింది.

# మెదక్ జిల్లా ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, ఏప్రిల్2 : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్య నేతలతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ నేతలతో సమావేశం అయ్యారు. కేటీఆర్, హరీష్‌రావు తో పాటు సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా కీలక నేతలు హాజరయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒక్కో నియోజకవర్గం నుంచి లక్ష మందికి తగ్గకుండా లక్షలాది మందితో సభ నిర్వహించేలా ప్లాన్ ఉండాలన్నారు. ఆ దిశగా ఫామ్ హౌస్‌కు చేరుకుంటున్న బీఆర్ఎస్ మాజీ తాజా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు.ముఖ్య నేతలకు కేసీఆర్ సూచనలు చేస్తున్నారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో నిన్న కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఏర్పాట్లపై చర్చించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై వరంగల్ జిల్లా నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ నాయకులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## అసెంబ్లీలో రేవంత్ వ్యాఖ్యలపై 'సుప్రీం' ఆగ్రహం..

మొదటిపేజీ తరువాయి...

2024 ఆగస్టులో 2015 నాటికి ఓటుకు నోటు కేసు విచారణను బదిలీ చేయాలన్న పిటిషన్‌ను విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కే కవితకు కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించిన విషయం తెలిసిందే. చట్టసభలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం.. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌ని సీఎం స్థాయి హోదాలో ఉన్న అపహాస్యం చేయడం కిందకే వస్తుందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా సీఎంను హెచ్చరించాలని న్యాయవాది ముకుల్ రోహత్గికి సూచించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ తరహా వ్యాఖ్యలు ఉపేక్షించబోమని, అవసరమైతే కోర్టు ధిక్కారంగా భావించాల్సి వస్తుందని హెచ్చరించింది. తాము అన్ని ఆలోచించే కోర్టు ధిక్కార నోటీసులు ఇస్తున్నామని, అంతమాత్రాన మాకు అధికారాలు లేవని కాదని.. అసెంబ్లీలో రాజకీయ నేతలు చేసే ప్రకటనలకు పవిత్రత ఉంటుందని.. అసెంబ్లీలో మాట్లాడే అంశాలను సైతం కోర్టులో పరిగణలోకి తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది.

## కంచె గచ్చిబౌలి భూముల్లో నేటి దాకా ఎలాంటి పనులు చేయొద్దు..

మొదటిపేజీ తరువాయి...

చెట్లను కొట్టేసి, భూమిని చదును చేస్తున్నారని.. అటవీ ప్రాంతాన్ని కొట్టేయాలంటే నిపుణుల కమిటీ వేయాల్సిందేనన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు పని చేస్తున్నారని, సుప్రీంకోర్టు తీర్పునకు లోబడే ప్రభుత్వాలు పని చేయాలన్నారు. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. 2004లో ఈ భూమిని ఐఎంజీ అకాడమీకి అప్పగించారని, ఒప్పందం ప్రకారం ఐఎంజీ ఆ భూములను వినియోగించలేదని తెలిపారు. ఐఎంజీకి కేటాయించిన భూములను అప్పటి ప్రభుత్వం రద్దు చేసిందని, ఈ భూముల్లో అటవీ భూమి అని ఎక్కడా లేదని, ఈ భూమికి ఆనుకొని ఉన్న హెచ్‌సీయూ భూముల్లో భారీ భవనాలు నిర్మించారన్నారు. ఈ భూమికి సమీపాన నాలుగు హెలీప్యాడ్‌లు ఉన్నాయని, హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో పాములు, నెమళ్లు, చెట్లు ఉన్నాయంటూ ఏజీ వాదనలు వినిపించారు. పిటిషనర్ల వాదనలను బట్టి ఆయా ప్రాంతాలను అటవీ భూమిగా ప్రకటించాలని.. ఈ లెక్కనా హైదరాబాద్ మహానగరంలో ఎక్కడా నిర్మాణాలు చేపట్టకూడదన్నారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేయొద్దని ఆదేశించింది.

# బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి02: బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, అధికారులు, గౌడ సంఘం నాయకులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల నాయకులతో హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పాపాన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహుజనుల కొరకు రాజ్యాధికార పోరాటాలు చేసిన యోధుడు, మొగలాయిల దౌర్జన్యాలకు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఇలాంటి మహనీయుల చరిత్రను భావితరాలకు అందించేందుకు అందరం సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సజీవన్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, గౌడ సంఘం నాయకులు బాలేష్ గౌడ్, సుదర్శన్ గౌడ్, మహిళ సంఘ అధ్యక్షురాలు అన్నపూర్ణ, వెనుకబడిన తరగతుల కులాల ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీతో ఎంతో మేలు



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి02:** నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో ఎంతో మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని రెబ్బెన మండలం కేంద్రంలోని చౌక ధరల దుకాణంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఇతర అధికారులతో కలిసి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ప్రజాసంక్షేమంలో భాగంగా పేదవారి కడుపు నింపేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని 314 పౌరసరఫరాల దుకాణాల ద్వారా ప్రతి రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. నేడు, రేపు జిల్లాలో అన్ని చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యాన్ని అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని, గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో పంపిణీకి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, పేర్ల తొలగింపులు, చేర్పులు చేసుకోవచ్చని, బియ్యం పంపిణీ సమయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బియ్యం పంపిణీ ప్రక్రియలో ఏదైనా అక్రమాలు చేపడితే సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని, బియ్యం పంపిణీ చేసే పౌరసరఫరాల దుకాణాల వద్ద కార్డుదారుల కొరకు నీడ, త్రాగునీరు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ అర్హులైన పేదవారి కడుపు నింపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి పండుగ వాతావరణంలో అర్హులైన అందరికీ అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన రేషన్ కార్డుదారులకు కుటుంబంలోని ప్రతి సభ్యుడికి 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తుందని, ప్రతి కార్డుదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ సక్రమంగా నిర్వహిస్తూ కార్డుదారులకు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి వారికి కూడా సన్నబియ్యం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, రెబ్బెన మండల తహసిల్దార్ రామ్ మోహన్ రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు రంగు మహేష్, సంబంధిత అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సజావుగా చేపట్టాలి

## ఝరిలో సన్నబియ్యం పంపిణీ చేసిన కలెక్టర్ దీపక్ తివారి



**జననినాదంజైనూర్,ఏప్రిల్ 2:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని మండల కేంద్రంలో బుధవారం ఆసిఫాబాద్ స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి ప్రారంభించారు. ఆయన షాపు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం ప్రతి రేషన్ కార్డు దారులకు అందే విధంగా చూడాలని ప్రతి రేషన్ కార్డుదారుడు సన్న బియ్యం తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కోరారు. ప్రభుత్వం నిరుపేద రేషన్ కార్డులకు సన్నబియ్యం ఇవ్వడం ఎంతో సంతోషకరమని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గుణవంత్ రావ్ జాదవ్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ,తాసిల్దార్ ఆడ బీర్షవ్, జైనుర్ మేజర్ గ్రామపంచాయతీ ఈవో కుర్శెంగ ఆనందరావు, నాయకులు, రేషన్ కార్డుదారులు పాల్గొన్నారు.

**జననినాదం,కెరమెరి,సిర్పూర్(యు)02:** సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ సజావుగా చేపట్టాలని అదనప కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం మండలంలోని ఝరి రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలపై ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ వివరాలను పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. అనంతరం ఆయన మాట్లాడుతూప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదన్నారు. జిల్లాలో రేషన్ కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి కుటుంబానికి సన్నబియ్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు., జాప్యానికి తావు లేకుండా సకాలంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక రైతు పొలంలో ని నర్సరిలో ని మొక్కలను పరిశీలించారు. నర్సరీలో 80% మొక్కలే ఉ న్నాయని 100% పూర్తి చేయాలన్నారు. దానికి అనుగుణంగా అందుబాటులో ఉన్న నారు వేసుకోవాలన్నారు. అందుకు ప్రాణాలిక రూపొందించి ఏ మొక్కలకు సంబంధించిన నారు అవసరమో సిద్ధం చేసుకోవాలన్నారు. మరోసారి సందర్శించిన సమయంలో నర్సరీ లో 100% మొక్కలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చేపడుతున్న మోడల్ హౌస్ ను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో, మండల ప్రత్యేక కారి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో అంజత్ పాషా, తా హసిల్దార్ దత్తు ప్రసాద్ రావు, డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి మునిర్ అహ్మద్, తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కోవా ఇందిరా, పంచాయతీ కార్యదర్శి గణేష్, ఈజీఎస్ ఎపిఓ మల్లయ్య,డీలర్ అయూబ్, తదితరులు పాల్గొన్నారు.

# తేలని వారపు సంత వేలం పాట

## అధికారులదే తుది నిర్ణయం



**జననినాదం, జైనూర్,ఏప్రిల్2:** జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి గురువారం నిర్వహించే తై బజార్ పశువుల వారపు సంతల కు బుధవారం మూడోసారి గ్రామపంచాయతీలో వేలంపాట నిర్వహించారు. రెండుసార్లు గ్రామపంచాయతీలో వేలంపాట నిర్వహించగా వేలం దారులు ముందుకు రాలేదు దీంతో మూడోసారి వేలంపాటలో తై బజారుకు ఐదుగురు, పశువుల సంతకు ముగ్గురు వేలం దారులు పాల్గన్నారు. తై బజారుకు కొడప సోనేరావు, పది లక్షల 55 వేలకు వేలంపాడగా పశువుల సంతకు సర్కుండే పుండలిక్ నాలుగు లక్షల 55 వేలకు వేలంపాడగా ప్రభుత్వ ప్రైస్ రాకపోవడంతో వేలంపాట నిలిపివేసినట్లు జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ ఇన్చార్జి ఇఓ కర్శెంగా ఆనందరావు తెలిపారు. తదుపరి నిర్ణయం కోసం జిల్లా పంచాయతీ అధికారి జిల్లా డివిజనల్ అధికారికి నివేదిస్తామని వారి ఆదేశాల మేరకు తుది నిర్ణయం తీసుకుంటామని ఇన్చార్జి ఈఓ ఆనందరావు తెలిపారు.

# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

## – ఆప్యాయత చాటిన గ్రామస్తులు.



**జననినాదం,జైనూర్,ఏప్రిల్ 2:** ఉషేగావ్ లోని ఇరుపగూడ ఐటిడిఏ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించిన గేడం రతన్ దంపతులకు ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కుమ్ర భగవంతరావు ఉషేగావ్ గ్రామ పటేల్ పేందూర్ అమృత రావ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు రతన్ గత 15 సంవత్సరాలుగా చేసిన సేవలను కోనియడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రతన్ విద్యాపరంగా ఎంతో సేవలు అందించారని ఆయన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. అనంతరం గ్రామస్తులు వారికి ఆదివాసి సంప్రదాయంగా దుస్తులు పెట్టి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జైనూర్ ఐకెపి మండల సమైక్య కార్యదర్శి సుమిత్ర బాయి, గ్రామ పటేల్ పెందూర్ అమృతరావ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కుమ్ర భగవంతరావు, పంచాయతీ కార్యదర్శి సోయం దేవురావు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్, గాంధీ మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ

## జోడేఘాట్ లో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రన

## ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీపాల్గన్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు



జననినాదం, కెరమెరి,సిర్పూర్(యు)02: అంబేద్కర్, గాంధీ మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను బుధవారం జోడేఘాట్ లో ప్రారంభించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా మహాత్మా గాంధీ పదవి బాధ్యతలు స్వీకరించి శతాబ్దం అవుతున్న నేపథ్యంలో, బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ళు పూర్తయిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా జై బాపూ జై భీం జై సంవిధాన్ అను కార్యక్రమం తీసుకువచ్చిందని తెలిపారు. ప్రజల్ని చైతన్యవంతం చేయుట కోసం రాజ్యాంగ పరిరక్షణ యాత్ర మొదలు పెట్టిందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి రాజ్యాంగాన్ని మార్చాలని ఉ ద్దేశంతోనే నిండు పార్లమెంట్లో కేంద్ర హెూం మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను అవమానపరిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా గాంధీజీ, అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తుందన్నారు. గ్రామాల్లోని వివిధ సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి మునిర్ అహ్మద్ మండల అధ్యక్షుడు కుసుం రావ్, కొ ఆర్డినేటర్ చునర్కర్ వసంత్ రావ్. మాజి సర్పంచ్ లు న్యానేశ్ జలపాతి నాయకులు ఖుద్బొద్దిన్ కోవ ఇంద్రా తిరుపతి శంకర్ విశ్వనాథ్ పాలక్ రావు, రవి నాయక్శ్రీనివాస్,సిరాజ్, ముజ్జు,తలీం తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి02:** బహుజనుల రాజ్యాధికారం కొరకు పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివఅద్ధి అధికారి ఎ.పురుషోత్తం, జిల్లా అధికారులతో హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బానిస ప్రజల సంక్షేమం కోసం, రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, ప్రభుత్వం మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను అధికారంగా నిర్వహించడం సంతోషంగా ఉ ందని తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, సాంఘిక సంక్షేమశాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి02: ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్నగర్లో గల పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలపై ఆసుపత్రులకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, వేసవికాలం అయినందున వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వివాహనాల తనిఖీ.



జననినాదం,జైనూర్, ఏప్రిల్ 2: మండల కేంద్రంలోని దుబ్బగూడ రాణి దుర్గావతి చౌరస్తాలో బుధవారం సాయంత్రం జైనూర్ ఇంచార్జ్ ఎస్సై రవి కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి వాహనదారుల లైసెన్సులు వాహన పత్రాలు పరిశీలించారు. ప్రతి వాహనదారులు, వాహన పత్రాలు లైసెన్సులు, హెల్మెట్లు కలిగి ఉండాలని రోడ్డు నిబంధనలను పాటించాలని వాహనదారులకు ఎస్ఐ సూచించారు. మద్యం సేవించి వాహనం నడప రాదని సూచించారు. తనిఖీల్లో పోలీసులు, వాహనదారులు ఉన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన అధికారులు

జననినాదం,సిర్పూర్(యు) ఏప్రిల్02: తెలంగాణ ప్రభుత్వం నిరుపేద రేషన్ కార్డుదారులకు ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని బుధవారం సిర్పూర్ (యు), పంగిడి గ్రామపంచాయతీలో తాసిల్దార్ ఉదయ్ కుమార్, ఎంపీడీవో కృష్ణారావు ప్రారంభించారు. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రేషన్ కార్డుదారులు ప్రతి ఒక్కరు సన్న బియ్యం తీసుకువెళ్లాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తేవాలని వారు కోరారు. ఈ పథకాన్ని ప్రతి రేషన్ కార్డుదారులు సద్వినియోగించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంతరావు, కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ (యు) మండల అధ్యక్షులు ఆత్రం గోవిందరావు, ఆత్రం దౌవత్‌రావు,సిర్పూర్ (యు)ఎస్ఐ



రామకృష్ణ, పంగిడి తాజా మాజీ సర్పంచ్ ఆత్రం జాలింషా, మాజీ సర్పంచ్ ఆత్రం నాగోరావ్ ఆర్ఐ హనుమంతరావు, నాయకులు, రేషన్ కార్డు దారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో అలసత్వాన్ని సహించం

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

జననినాదం,నిర్మల్ ప్రతినిధి02: యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆమె యాసంగి వరి కొనుగోలు ప్రక్రియ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. త్వరితగతిన కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సిబ్బందికి శిక్షణను ఇవ్వాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడా తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరిపడినంతమంది హమాలీలు, లారీలను సమకూర్చుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, టెంట్, ధాన్యం మద్దతు ధర తెలిపే బోర్డులు, కంట్రోల్ రూమ్ నెంబర్, కొనుగోలు కేంద్రానికి సంబంధించిన ఏజెన్సీ ఫోన్ నంబర్ లను ప్రదర్శించాలన్నారు. ధాన్యం తూకం జరిగిన 24 గంటలలోపు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా



నిర్వహించాలన్నారు. ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా రైతులు తమ వరి ధాన్యాన్ని శుభ్రపరిచి తూకం వేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నాటి నుంచి రోజువారీగా ధాన్యం కొలుగోలుకు సంబంధించిన వివరాలనివేదికలను అందజేయాలన్నారు. రైస్ మిల్లర్లు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, ఇన్ చార్జి డీఆర్డిఓ శ్రీనివాస్, ఇన్ చార్జి ఏడీ మార్కెటింగ్ గజానంద్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీసీఓ కార్యాలయ అధికారి రాజమల్లు, రైస్ మిల్లర్లు, లారీ ట్రాన్స్ పోర్ట్ ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులంతా క్షేత్రస్థాయిలో పని చేయాలి

**ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి**
**పనుల విషయంలో జాప్యం వహిస్తే సహించేది లేదు**
**త్రాగు నీటి సమస్యలను పరిష్కరించాలి**
**ఉట్నూర్,ఇంద్రవెల్లి మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



జననినాదం,ఉట్నూర్ 02:గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్సి భవనంలో ఇంద్రవెల్లి,ఉట్నూర్ మండల తహసీల్దార్,ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ శాఖ,విద్యుత్ శాఖ,మిషన్ భగీరథ, పంచాయతీ కార్యదర్శులు,అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.గ్రామాలలో త్రాగునీటి,విద్యుత్,ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ,నూతన రేషన్ కార్డులు,రోడ్లు పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయాలని,దళారుల హస్తం పకడ్బందిగా చర్యలు చేపట్టాలని అన్నారు.పలు చోట్ల ఇంటిపై విద్యుత్ తీగలు ఉన్నాయని,వాటిని తొలిగించి మరో చోటికి మార్చాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను సుందరంగా తీర్చదిద్దడానికి అభివృద్ధి పనులను చేపడుతోందని, పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, జాప్యం వహిస్తే సహించేది లేదనీ హెచ్చరించారు. ఫ్లోరైడ్ ఉన్న గ్రామాల్లో మంచి నీటిని అందించాలని సూచించారు. అన్ని గ్రామాల్లోని నీటిని సేకరించి తన వద్ద ఇవ్వాలని ఆ నీటిని పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలుగుతూ విద్యుత్ ను పొదుపుగా వాడాలని అన్నారు. వేసవి కాలంలో గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తోందని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాల తహసిల్దార్, పంచాయతీ రాజ్ డిఈ, ఏఈ, మిషన్ భగీరథ డిఈ, ఏఈ,విద్యుత్ శాఖ డిఈ,ఏఈ, జేఈ, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిద్దాం

### -సర్వాయి పాపన్నకు నివాళులర్పించిన మంథని కాంగ్రెస్ నాయకులు



మంథని ప్రతినిధి, ఏప్రిల్ 02: బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ పిలుపునిచ్చారు.బుధవారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జమీందార్లు, జాగీర్ధాల అరాచకాలను సహించలేక కత్తి పట్టిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని నాయకులు అన్నారు.బహుజన వాదంతో కూడిన ఆయన ఆశలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, గోటికార్ కిషన్ జి, కుడుదుల వెంకన్న, మంతెన సత్యం, అజీమ్ ఖాన్, పెరవేన లింగయ్య యాదవ్, బూడిద శంకర్, ఎల్లంకి వంశీ, ఎరుకల ప్రవీణ్, ఆకుల శ్రీనివాస్, మంతెన శ్రీనివాస్, కాసిపేట బాపు, సాదుల శ్రీకాంత్, ఎరుకల రమేష్ బాబు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి02:** మహనీయులు దేశానికి అందించిన సేవలు భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకఅత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి హాజరై మహనీయుల జయంతి వేడుకల నిర్వహణపై అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 14న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఇందులో భాగంగా మహనీయుల జయంతి రోజున విగ్రహాల అలంకరణ, వేదికల ఏర్పాట్లు చేయాలని, గ్రామాలలో, మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలకు జిల్లా అదనపు కలెక్టర్



(స్థానిక సంస్థలు) ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తారని, అధికారి సమన్వయంతో వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణకు చర్యలు చేపట్టాలని, జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం కొరకు అవసరమైన స్థలం ఎంపిక చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, నాయకులు సుభాష్, తుకారాం, అశోక్, చరణ్ దాస్, కేశవరావు, డోంగ్రే సునీల్, కుడుక శ్రీనివాస్, జోడే శివరాం, దుర్గం సూరజ్, చునార్కర్ లింగయ్య, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిచే కఠిన చర్యలు

### రెబ్బెన సీఐ బుద్దే స్వామి



**జననినాదం,రెబ్బెన02:** రెబ్బెన మండలం తక్కలపల్లి ఫ్లై ఓవర్ పై మంగళవారం రాత్రి సీఐ బుద్దే స్వామి ఆధ్వర్యంలో వాహనాలను పోలీసులు విస్తృతంగా తనిఖీ చేశారు. రహదారి నుండి రాకపోకలు సాగిస్తున్న ప్రతి వాహనాన్ని నిలిపి, డ్రైవర్లను బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ కు ఘననివాళి



జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 02: బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పదవ తరగతి పరీక్షలు

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి ఏప్రిల్ 02: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 20 పరీక్షా కేంద్రాలలో సాంఘిక శాస్త్రం పరీక్ష ఈరోజు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తెలియజేశారు. 3449 విద్యార్థులకు 3442 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. 7గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగయ్యపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెల్పూర్ , ఆదర్శ పాఠశాల గణపురం సందర్శించారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి లను సందర్శించారు. రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశాయి. పరీక్షా కేంద్రాలలో వైద్యము, విద్యుత్తు, రవాణా సౌకర్యము, పోలీసు బందోబస్తు, త్రాగునీటి సౌకర్యం తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

## సాకేర గ్రామ సమస్యలు తీర్చే బాధ్యత నాది

### ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**జననినాదం,బోథ్,సిర్పూర్(యు) 02:** మండలంలోని సాకేర గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు ఎమ్మెల్యేకు హారతి పడుతూ స్వాగతం పలికారు. సూర్య నగర్ లో గల జగదాంబ దేవి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలపై గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. సాకర గ్రామంలోని యువకులతో ముచ్చటిస్తూ కాలినడకన గ్రామంలో పరిస్థితిస్తూ గ్రామంలో నెలకొన్న సమస్యలను యువకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామంలో అన్ని సిసి రోడ్లు నిర్మిస్తామని, త్వరలో బీటీ రోడ్డు పనులు కూడా ప్రారంభిస్తామని, ఒక్కొక్కటిగా గ్రామ సమస్యలు అన్ని తీర్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## గ్రూప్ 1 ర్యాంకర్ ను అభినందించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి:గ్రూప్ - 1 పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన మంథని కి చెందిన విద్యార్థిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన ఛాంబర్ లో తనను కలిసిన గ్రూప్ 1 అభ్యర్థి జక్కుల అరుణ కుమార్ ను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 పోటీ పరీక్షల్లో మంథని మండలం ఖాన్ సాయి పేట గ్రామానికి చెందిన జక్కుల అరుణ కుమార్ రాష్ట్ర స్థాయిలో 114వ ర్యాంకు, మల్టి జోనల్ 1 స్థాయిలో 64వ ర్యాంకు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంతోషం వ్యక్తం చేస్తూ సంబంధిత విద్యార్థిని, అతని తల్లిదండ్రుల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ , తల్లిదండ్రులు మల్లేశ్వరి , లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరిలో రిలయన్స్ ప్లాంట్...

ఒంగోలు, ఏప్రిల్ 2: ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం దివాకరపల్లి గ్రామ సమీపంలో సీబీజీ ప్లాంట్‌కు మంత్రి నారాలోకేష్ శంకుస్థాపన చేశారు. రిలయన్స్ ప్రతినిధులతో కలిసి సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమాల్లో నారా లోకేష్ పాల్గొన్నారు. అంతకు ముందు దివాకరపల్లికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. మంత్రి లోకేష్ పర్యటన సందర్భంగా అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశారు.దివాకరపల్లి గ్రామ సమీపంలో రిలయన్స్ న్యూ ఎనర్జీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయనున్న ప్లాంట్ ద్వారా ఏపీకి రూ.65 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ పాల్గొంటారు. ఆ మొత్తంతో 500 వరకు సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. దాదాపు 2.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని అధికారులు తెలిపారు. రిలయన్స్ సీబీజీ ప్లాంట్ దేశంలోనే తొలి ప్రాజెక్టు కావడం విశేషం.చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం హరిత ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహిస్తోంది. గ్రీన్ ఎనర్జీతోనే భవిష్యత్ అని సర్కార్ అడుగులు వేస్తోంది. ఈ సీబీజీ ప్లాంట్ల ద్వారా వ్యవసాయ వ్యర్థాలను సేకరించి హరిత, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. ఈ ప్లాంట్ ఒక రోజుకు 22 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో పని చేస్తుందని ప్రభుత్వం చెబుతోంది.

# మరోసారి అటకెక్కిన బీసీ కోటా!



ప్రజాస్వామ్యం ముసుగులో నడుస్తున్న నిచ్చెనమెట్ల కులస్వామ్యంలో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏండ్లు గడుస్తున్నప్పటికీ బీసీ కులాలు పాలకుల చేతుల్లో నయవంచనకు గురవుతూనే ఉన్నాయి. ఇందుకు నిదర్శనంగా ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కోటాను 42 శాతం వర్గీకరణతో అమలుచేస్తామని చెప్పింది. అందులో భాగంగా రెండు బీసీ బిల్లులను ప్రతిపక్షాల సంపూర్ణ మద్దతుతో ఏకగ్రీవంగా శాసనసభ, శాసనమండ లిలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపించి మరోసారి బీసీ రిజర్వేషన్లను పద్ధతి ప్రకారం అటకెక్కించింది.బీసీ సంఘాలను, మేధావులను మొత్తం బీసీ సమాజాన్ని మభ్యపెట్టే ప్రయత్నమే ఇది. రాజ్యాంగంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అధికరణల్లోని లోపాల ఆధారంగా వెలువడుతున్న సుప్రీంకోర్టు తీర్పులు బీసీ కులాలకు శాపంగా మారాయి. రాజ్యాంగంలో వెనుకబ డినకులాలను కాస్తవెనుకబడిన తరగతులుగా , వెనుకబడిన పౌరులు గా చిత్రీకరించిన పరిస్థితి. ఇప్పటికిప్పుడు బీసీ కోటా 42 శాతం అమలుచే యలేమనేది కాంగ్రెస్ పెద్దలకు తెలియని అంశం కాదు.కాంగ్రెస్ సార్వత్రిక ఎన్నికల కంటే ముందు బీసీ కోటా 42 శాతానికి పెంచి వర్గీకరణ ద్వారా అమలుచేస్తామని బీసీ ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను పరిశీలించినట్టయితే, సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం 2010లో కె.కృష్ణమూర్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన కేసు తీర్పులో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అమలుపై ప్రత్యేకమైన మూడు నిబంధనలను పెట్టింది. వాటిలో మొదటిది, వెనుకబడిన తరగతుల పౌరుల వెనుకబాటుకు సంబంధించి ప్రత్యేక బీసీ కమిషన్ ద్వారా ఆమోదయోగ్యమైన లెక్కలు తీయాలి. రెండవది, ఆ లెక్కల ద్వారా బీసీ కోటాను నిర్ధారించాలి. మూడవది, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లతో కలిపి 50 శాతం నిలువు రిజర్వేషన్లు దాటకూడదని తెలిపింది. ఇదే తీర్పులో అసలు సామాజికంగా వెనుకబడిన తరగతుల జాబితా విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలుకు, స్థానిక సంస్థల్లో వెనుకబడిన పౌరుల జాబితా వేరుగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలను తప్పుబట్టింది. ఎందుకంటే భారత రాజ్యాంగం ఆర్టికల్ 15 (4), 15 (5), 16(4) ప్రకారం బీసీ కులాలను సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా గుర్తించారు. అదే స్థానిక సంస్థల్లో ఆర్టికల్ 243 ప్రకారం బీసీ కులాలను వెనుకబడిన పౌరులు గా గుర్తించారు. భారత రాజ్యాంగంలో బీసీ కులాలను గుర్తించేవిధం గా అధికరణలు లేకపోవడం నేడు బీసీ కులాల పాలిట శాపంగా మారింది. ఈ సమస్యలన్నీ పాలకులకు తెలియనివి కావు. సుప్రీంకో ర్టు 2021లో మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వికాస్ కిషన్‌రావు గవలి వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసు తీర్పులో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలంటే ట్రిపుల్ టెస్ట్ ద్వారానే అమలు చేయాలని, లేనట్లయితే బీసీ రిజర్వేషన్లు లేకుండానే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

2022లో సుప్రీం కోర్టు సురేశ్ మహాజన వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ కేసు తీర్పులో మధ్యప్రదేశ్ స్థానిక సం స్థల ఎన్నికలకు సంబంధించి ట్రిపుల్ టెస్ట్ ద్వారానే స్థానిక సంస్థల్లో బీసీ కోటా అమలు చేయాలని, మొత్తం రిజర్వేషన్లు 50 శాతంమించకూడదని, బీసీ గణాంకా లు లేకపోతే బీసీ రిజర్వేషన్లు అమలుచేయవలసిన అవసరం లేదని, ప్రతి ఐదేండ్లకు రాజ్యాంగ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వంతో సహా దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను, కేంద్రపాలిత ప్రాంతాలను 2022లో సుప్రీం త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. అంటే 2022 నుంచి దేశంలో నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటా అమలుచేయాలంటే బీసీ గణాంకాలు తప్పనిసరి, అదే విధంగా మొత్తం నిలువు రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ కోటాతో కలిపి 50 శాతానికి మించి అమలుచేసే అవకాశం లేదు. అందులోభాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కులగణన చేసి బీసీ జనాభాను 56 శాతంగా తేల్చింది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్గీకరణ ద్వారా అమలు చెయ్యడం కోసం, సుప్రీంకోర్టు 1992లో 9 మంది జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించిన మండల్ కమిషన్ తీర్పులో ప్రధానంగా నిలువు రిజర్వేషన్లు 50 శాతం మించరాదని నిబంధన విధిస్తూనే, ఒకవేళ బీసీ గణాంకాలు ఆమోదయోగ్యంగా ఉండి ప్రత్యేక పరిస్థితులు, బీసీల ప్రాతినిధ్యం లేనట్టయితే 50 శాతానికి మించి కూడా రిజర్వేషన్లు అమలు చేసుకోవచ్చని అదే తీర్పులో తెలిపింది. ఇదిలా ఉంటే గత బీఆర్ఎస్ 2022లో ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచడం వల్ల నిలువు రిజర్వేషన్లు విద్య, ఉదోగాల్లో 54 శాతానికి చేరుకున్నది. 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటా తో కలిపి 64 శాతానికి చేరుకున్న విషయం అందరికీ విదితమే. భారత రాజ్యాంగ సమాఖ్య సిద్ధాంతం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను నిర్ధారించి అమలుచేసుకోవాలి. అంతేగానీ ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం అనుమతి అవసరం లేదు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బీసీ బిల్లులను అమలుచేసి బీసీ కులాలకు విద్య, ప్రభుత్వ ఉ ద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్గీకరణ ద్వారా వెంటనే అమలుచెయ్యాలి. ఒకవేళ హైకోర్టు, సుప్రీంకోర్టులో ఎవరైనా కేసులు వేసినట్టయితే, ఆ కేసులను బీసీ కులాల విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యాల లెక్కలను కోర్టుల ముందు ఉంచి నెగ్గే ప్రయత్నం చేయాలి. లేనట్టయితే, సమాజం కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితులు లేవు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్లపై న్యాయ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చొరవ తీసుకొని భారత రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం ఉన్నది. రాజ్యాంగంలో విద్య, ఉ ద్యోగ ఇతర అంశాలకు సంబంధించిన అధికరణల్లో బీసీ తరగతులను సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలుగా గుర్తించాలి, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అధికరణల్లో కూడా సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలుగా గుర్తించాలి లేదా బీసీ కులాలు ఓట్ల విప్లవం, రాజకీయ ప్రక్రియ ద్వారా ద్రవిడ ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారంలోకి రావాలి. లేనట్టయితే దేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు ప్రశ్నార్థకమే.

## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం: ఏప్రిల్ 02:శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఘన నివాళులు అర్పించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, గౌడ సంఘం నాయకులు మిత్రు గౌడ్, అంజయ్య, ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలానికి పాదయాత్ర

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం నుంచి శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి ఆధ్వర్యంలో భద్రాచలంకు భక్తులు పాదయాత్రగా బయలు దేరారు. శ్రీరామ నవమికి గోటి తలంబ్రాలను స్వామి వారికి సమర్పించేందుకు గత 24 సంవత్సరాలుగా శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులు పాదయాత్రగా భద్రాద్రి రాముల వారి క్షేత్రానికి చేరుకుంటున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఉదయం ఈ మహా పాదయాత్రను పట్టణంలోని బుట్టాయిగూడెం రోడ్ లో ఉన్న కోదండ రామాలయం వద్ద తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, ప్రముఖ వ్యాపారవేత్త చామర్తి శ్రీరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా శ్రీరామ నవమికి గోటితో వలచిన తలంబ్రాలను తీసుకుని పాదయాత్రగా భద్రాచలం వెళ్లడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులను, పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు అభినందిస్తున్నామన్నారు. హిందువులపై దాడులను అరికట్టేందుకు హిందువులంతా ఐకమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి ప్రతినిధి ముల్లపూడి వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా ఈ పాదయాత్ర నిర్వహించేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త కేఎల్ఎన్ ధనకుమారుతో పాటుగా పలువురు ప్రముఖులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ఏప్రిల్ 02: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అభ్యున్నతి కోసం, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి భవిష్యత్తు తరాలకు ఆదర్శమని అన్నారు. సామాజిక సమానత్వానికి పాటుపడిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, గౌడ సంఘం ప్రతినిధులు, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





రామడుగు:: రామడుగు మండలం వేధిర గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం రేషన్ షాపుల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం బుధవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యం ఎక్కువ శాతం లబ్ధిదారుల నుండి పక్కదారి పడుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదల కడుపు నింపాలనే మంచి ఉద్దేశంతో దేశంలో మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేసే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇలాంటి పథకాలను ఎన్నో అమలు చేస్తున్నామని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఏడిఎల్ కలెక్టర్ ప్రబులు దేశాయి ఏఎంసీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ఫ్యాక్స్ చైర్మన్ ఒంటెల మురళి కృష్ణారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ సత్యం తహసిల్దార్ ఎంపీడీవో రామడుగు మండల కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్స్ కు మరో యువకుడు బలి

నిజామాబాద్: బెట్టింగ్ యాప్స్ కి మరో యువకుడు బలయ్యాడు.ఆకుల కొండూర్ కు చెందిన ఆకాశ్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పెట్రోల్ బంక్ లో పనిచేసే ఆకాష్ గత కొంత కాలంగా ఆన్ లైన్ బెట్టింగ్ కు బానిసయ్యాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆత్యాశలో దశల వారీగా 5 లక్షలకుపైగా అప్పు చేశాడు. అప్పు తీర్చే మార్గం లేక మనోవేదనకు గురయ్యాడు.గడ్డిమందు తాగి ఆత్మహత్యకు ఒడిగట్టాడు. జిల్లాలో వరుస ఘటనలు,మరో వైపు గత మూడేళ్ళలో సైబర్ మోసాలు కూడా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది.2022 లో 197 సైబర్ మోసాలు నమోదు కాగా 2023 లో 270 వరకు నమోదయ్యాయి. గతేడాది 2024లో 376 కేసులు నమోదయ్యాయి.

## హెచ్ సి యు భూములను రక్షించాలంటూ ఏబీవీపీ ధర్నా

కుత్బుల్లాపూర్: విద్య విశ్వవిద్యాలయాల భూములను రక్షించాలని కోరుతుంటే అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారంటూ ఏబీవీపీ విద్యార్థి సంఘ నేతలు ధర్నా చేసారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ ఐడిపిఎల్ టి జంక్షన్ లో బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను విశ్వవిద్యాలయానికి ఉంచాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ప్రభుత్వం అక్రమంగా హెచ్ సి యు భూములను అమ్ముకోవాలని చూస్తుందని ఈ సందర్భంగా ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. ధర్నా చేస్తున్న విద్యార్థి నాయకులను జీడిమెట్ల పోలీసులను అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు.

## అడవులో వణ్య ప్రాణాలు ఘోష వినపడటం లేదా..?



**హెచ్‌సీయూ ఘటన ఫలితం రేవంత్ అనుభవిస్తాడు**

**రేవంత్‌ను జైలులో పెడితే కానీ.. రాష్ట్రం ప్రశాంతంగా ఉండదు**

**ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

హైదరాబాద్, ఏప్రిల్2 : ఎంతమంది మేధావులు, విద్యావంతులు హెచ్చరిస్తున్నా హెచ్‌సీయూ భూములను లాక్కుకుంటున్నారని.. ఇది ఫలితం రేవంత్‌రెడ్డి తప్పక అనుభవిస్తాడని ఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హెచ్‌సీయూ బయో డైవర్సిటీ పార్క్ విధ్వం సం, భూముల కుంభకోణంలో కాంగ్రెస్ గుంట నక్కల ముఠాపై వెంటనే సుమోటోగా కింది కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని సెక్షన్ 29, అటవీ సంరక్షణ చట్టం 1980లోని సెక్షన్ 2, తెలంగాణ వాల్టా చట్టం 2002లోని సెక్షన్ 35 కింద కేసులు నమోదు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, అతనికి సహకరిస్తున్న మంత్రులందరిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి. అప్పుడే తెలంగాణ సురక్షితంగా ఉంటుంది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. ఊర్లలో ఎడ్ల బండి మీద ఇల్లు కట్టడానికి వాగు నుండి తట్ట ఇసుకను తీసుకపోతే ఆ బండిని సీజ్ చేసి స్టేషన్‌లో పెట్టే పోలీసులు, రెవెన్యూ అధికారులకు.. అడవిలో వన్యప్రాణుల ఘోష వినిపించడం లేదా..? బుల్డోజర్లు కనిపించడం లేదా? అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ ఎక్కడ? విద్యార్థులను కిరాయి ఉద్యమకారులన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి రియల్ దందాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాఘవ కన్స్ట్రక్షన్స్ కడుతున్న కట్టడాలను ప్రజలు ఎవరూ కొనకుండా బహిష్కరించాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

## వీఆర్ఏ వారసులకు గ్రామ పరిపాలన అధికారి గా అవకాశం ఇవ్వాలి

కరీంనగర్ ఏప్రిల్ 02 (ప్రజా క్రాంతి)గత ప్రభుత్వం లో వీఆర్ఏ లు 84 రోజుల సుదీర్ఘ సమ్మె పోరాట ఫలితంగా జీఓ 81 జీవో 85 జూలై 2013 లో విడుదల చెయ్యడం జరిగింది. కానీ ఎలక్షన్స్ రావడం అప్పుడున్న ప్రభుత్వం మారడం లాంటి పరిణామాలు జరిగి ప్రజా ప్రభుత్వం అయినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడం దరణిలో మార్పులు చేసి రెవిన్యూ వ్యవస్థ పటిష్ఠం చెయ్యాలని నిర్ణయం తీసుకుంటున్న సమయంలో 20 నెలలు గడిచిపోతున్నాయి అయినా చిరుద్యోగులైన వీఆర్ఏ వారసులకు మాత్రం ఇంకా నియామక ఉత్తర్వులు పెండింగ్ లోనే ఉన్నాయి. జీఓ 81/2023 జీవో 85/2023 వచ్చి 20 నెలలు గడుస్తున్నాయి ప్రజా ప్రభుత్వం వచ్చి 16 నెలలు గడుస్తున్నాయి. ప్రభుత్వం భూ భారతి చట్టం 2025 తర్వాత ఆర్డర్లు ఇస్తారని కోటి ఆశలతో ఎదురు చూస్తున్న 3797 కుటుంబాలు అలాగే ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి ఉండాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉగాదికి గ్రామ పరిపాలన అధికారి(జిపీఓ) గతంలో సర్దుబాటు చేసిన వీఆర్వో మరియూ విఆర్ఎ ల నుండి గూగుల్ ఫాం లో ఆప్షన్స్ తీసుకోవడం జరిగింది. ఈ 3797 వీఆర్ఏ 61 నిండిన వారసుల వివరాలు కూడా ప్రభుత్వం సిసిఎల్ఏ ఐఎఫ్ఎంఎస్ పోర్టల్లో 20 నెలల క్రితమే పొందుపరిచారు కాబట్టి వీరికి కూడా గ్రామ పరిపాలన అధికారి నియామకాలలో అవకాశం కల్పించి నియామక ఉత్తర్వులు ఇవ్వాలి. అలాగే ఈ వారసులు కూడా దాదాపు 10-12 సంవత్సరాలుగా వారి తల్లిదండ్రుల స్థానంలో అనధికారికంగా విధులు నిర్వహిస్తున్నారు వీరికి అనుభవం కూడా ఉన్నది. జీవో వచ్చిన సందర్భంలో కుటుంబ సభ్యుల నుంచి నో అబ్జెక్షన్ అడిగిన విషయంలో ప్రభుత్వ ఉద్యోగ%శీ% అని ఆశతో కుటుంబ సభ్యులు వారికి ఉన్న ఆస్తుల్లో వాట వదులుకోవడం ఆస్తులు లేని వారు అప్పులు తెచ్చి ఇవ్వడంతో మానసిక ఒత్తిడికి గురై ఇప్పటివరకు దాదాపు 70 మంది వారసులు చనిపోవడం అలాగే వయో భారం తో దాదాపు 400 వరకు 61 నిండిన వీఆర్ఏ లు చనిపోవడం జరిగింది. ఈ జీఓ రావడానికంటే ముందు 20555 మంది వీఆర్ఏ లు గ్రామాల్లో పని చేసేవారు జీవో అనంతరం 16758 మంది విఆర్ఏ లు విద్యార్హతల ఆధారంగా ప్రమోషన్స్ పొందారు కానీ అదే జీవో లో మిగిలిన 3797 వీఆర్ఏ లు ఇంకా మిగిలిపోయారు 20555 మంది వీఆర్ఏ చేసిన పనినీ 3797 చేస్తూ పని ఒత్తిడి అలాగే ఈ ఉద్యోగం అనేది పార్ట్ టైమ్ అయినప్పటికీ ఫుల్ టైం చేస్తూ పని ఒత్తిడి కారణంగా మానసిక క్షోభ అనుభవిస్తున్నారు. ప్రభుత్వం జీవో నం 81 85 ప్రకారం వివిధ శాఖల్లోకివెళ్ళిన వారినీ గ్రామ పరిపాలన అధికారులుగ తీసుకుంటున్నారు కాబట్టి అదే జీవో లో మిగిలిన 61 నిండిన 3797 మంది వీఆర్ఏ వారసులకు ఆర్డర్స్ పెండింగ్లో ఉన్నాయి ఆ పోస్టులు కూడా సూపర్ న్యూమరరీ వీఆర్ఏ లకోసమే క్రియేట్ చేశారు కాబట్టి ఆ ఖాళీ అయిన స్థానాల్లో 61 నిండిన వీఆర్ఏ వారసులను నియమించాలి అని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# పేదల పొట్టగొట్టొద్దు

గ్రామీణ పేదలకు అండగా ఉంటున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం ఉసురు తీయాలని చూడటం అమానుషం. ఈ ఏడాది మార్చి 21 నాటికి రూ.26 వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా కేంద్రంలోని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం మీనమీషాలు లెక్కిస్తోంది. అందులో మన రాష్ట్రానికి రావాల్సిన బకాయి రూ.2,030 కోట్లు. కేరళకు రూ.1,055 కోట్లు, తమిళనాడుకు రూ.3,725 కోట్లు, ఉత్తర ప్రదేశ్‌కు రూ.3,668 కోట్లు, బీహార్‌కు రూ.2,849 కోట్లు..ఇలా%ొ%దాదాపు అన్ని రాష్ట్రాలకూ బకాయిలున్నాయి. హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ ఈ ఏడాది విడుదల చేసిన నివేదిక ప్రకారం ప్రధాని అనుంగు మిత్రుడు గౌతమ్ అదానీ కుటుంబ సంపద ఈ ఏడాది అక్షరాలా లక్ష కోట్ల రూపాయలు పెరిగి, ఆసియాలో రెండో సంపన్నుడిగా కొనసాగుతున్నాడు. మన దేశంలోని 284 మంది బిలియనీర్ల చేతిలో భారత జిడిపిలో దాదాపు మూడింట ఒక వంతు సంపద అంటే రూ.98 లక్షల కోట్లు పేరుకుపోయింది. కార్పొరేట్లకు సమస్త వనరులనూ కట్టబెడుతుండటంతోపాటు రూ.16 లక్షల కోట్లు బ్యాంకుల నుంచే దోచిపెట్టిన మోడీ ప్రభుత్వం ఎందుకు 'ఉపాధి' బకాయిల చెల్లింపులో జాప్యం చూపుతోంది?

వామపక్షాల చొరవతో యుపిఎ-1 హయాంలో 2005లో ఉపాధి హామీ చట్టం రూపుదాల్చింది. గ్రామీణ పేదలకు కనీసం వంద రోజుల ఉపాధికి హామీ ఇవ్వాలనేది ఈ చట్టం ప్రధానోద్దేశం. బిజెపి, మోడీ అప్పట్లో బహిరంగంగానే ఈ చట్టంపై విమర్శలు గుప్పించారు. ఉపాధి హామీ చట్టం ఒక హక్కు. లబ్ధిదారులు ప్రజల ఉమ్మడి సంపద సృష్టికర్తలు. చేసిన పనికి ప్రతిఫలం పొందుతారు. ఎవరికీ కృతజ్ఞత చూపవలసిన అవసరమూ లేదు. వారికి బేరమాడే శక్తీ వస్తుంది. ఈ విధమైన హక్కులు పేదల ఆత్మగౌరవాన్ని పెంచడంతోపాటు సాధికారతనూ కల్పిస్తాయి. ప్రజల వద్ద ఏ అధికారమూ ఉండటం బిజెపికి ఎంతమాత్రం నచ్చదు. అందుకే ఉపాధి హామీ చట్టం మీద దాడి కొనసాగుతూనే ఉంది.

ఉపాధి హామీ చట్టం ప్రకారం వేతన బకాయిలను పని ముగిసిన తరువాత 15 రోజుల్లో చెల్లించాలి. ఆలస్యమైతే రోజుకు 0.05 శాతం చొప్పున పరిహారం చెల్లించాలి. గ్రామ పంచాయతీ లేదా జిల్లా అధికారికి ఫిర్యాదు చేయెుచ్చు. పనే కల్పించలేకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలి. ఇంతవరకూ పరిహారం గాని, నిరుద్యోగ భృతి కానీ చెల్లించలేదు. ఇది చట్టాన్ని దారుణంగా అతిక్రమించడమే. వేతనాల చెల్లింపులో విపరీతమైన జాప్యం చేయడం ఈ పనుల పట్ల కూలీల్లో విముఖత పెంచి, చట్టాన్ని దెబ్బతీసే వ్యూహమే! ఉపాధి పనుల్లో మెటీరియల్ కాంపొనెంట్ నిధులను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచి యంత్రాల పనులుగా ఇప్పటికే మార్చేసింది. ఇప్పుడు రావాల్సిన బకాయిల్లోనూ కార్మికుల వేతనాల కింద రూ.15,277 కోట్లు, సామగ్రి, పాలనా ఖర్చుల కింద రూ.10,820.23 కోట్లు ఉన్నాయి. చట్టం హామీ ఇచ్చిన వంద రోజుల నుంచి 34 రోజులకు వ్యవసాయ కార్మికుల పనిదినాలు పడిపోయాయి. ఏడాది కాలంలోనే దేశంలో ఆరు కోట్ల జాబ్‌కార్డులను రద్దు చేసింది. కేంద్ర బడ్జెట్ పెరుగుతున్నా ఉపాధి చట్టానికి మూడేళ్లుగా కేటాయింపులు పెంచకపోగా, రూ.86 వేల కోట్లకే పరిమితం చేసింది. రోజుకు రూ.345 కూలి చెల్లించాలని పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫార్సు కాగితాలకే పరిమితమైంది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, అగ్రవర్ణాల గ్రామీణ పేదలు ఉపాధి దెబ్బతింటోంది. చట్టం సమర్థవంతంగా అమలు చేయాలంటే రూ.2.5 లక్షల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాల్సి ఉన్నా%ొ% కేంద్రంలోని ఎన్‌డిఎకు పట్టడం లేదు. ప్రతిపక్షాలు, వివిధ ప్రజాసంఘాలు పార్లమెంట్ లోపలా, బయటా ఆందోళన చేస్తున్నా మీనమేషాలు లెక్కిస్తోంది. బకాయిల కోసం కేరళ, తమిళనాడు తదితర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంపై పోరాడుతున్నాయి. మోడీ ప్రభుత్వ బాటలోనే మన రాష్ట్రంలోనూ వివిధ కారణాలు చూపుతూ 13 లక్షల జాబ్‌కార్డులు తగ్గించారు. మరింతగా తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆర్థిక అగ్రశక్తిగా ఎదుగుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న మోడీ సర్కారు ఇకనైనా 'ఉపాధి' బకాయిలన్నీ చెల్లించాలి. వీటిపై మరింత సంఘటితంగా గ్రామీణ పేదలు పోరాడేందుకు సహకరించాల్సిన బాధ్యత అందరిదీ.

## జంతర్ మంతర్ లో బిసి పోరుగర్జన లో పాల్గొన్న ఉమ్మడి కరీంనగర్ బీసీ సంక్షేమ సంఘం నేతలు




కరీంనగర్ ఏప్రిల్ 02: 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కరీంనగర్ నుండి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ఢిల్లీకి తరలి వెల్లి బిసి పోరుగర్జన సభలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి పరుశురాం గౌడ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి ఎస్ ఆనంద్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారాజు రాకేష్ చారి వాయిల రాజ్ కుమార్ మోత్కూరు శ్రీనివాస్ బోయిని ప్రశాంత్ బియ్యని తిరుపతి మహేష్ పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన 42 శాతం రిజర్వేషన్ ని జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో వెంటనే ఆమోదం తెలపి జాతి జనగణలో కులగన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే గల్లీ నుండి ఢిల్లీ వరకు పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకులు తోపాటు ఎంపీలు, కేంద్ర మంత్రుల ఇండ్ల ముందు నిరాహార దీక్షలు చేపడతామని వారు తెలిపారు. ఒకవేళ ఆవెూదించినట్లయితే జనం మీకు నీరాజనాలతో పాటు మంగళహారలతో స్వాగతం పలుకుతారని వారు తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్క రేషన్ కార్డు ద్వార సన్నబియ్యం

### తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం



మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 2: ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్ ఉగాది రోజున సన్న బియ్యం సరఫర కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు కూకట్ పల్లి నియోజకవర్గం లో మూసాపేట్ డివిజన్ రేషన్ షాప్ నెంబర్ 3384030 టి కృష్ణారావు గారి రేషన్ షాప్ లో నియోజకవర్గం మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టి తరపున కాంగ్రెస్ నాయకులు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ తన పదవీ కాలంలో పేదలకు నాణ్యమైన బియ్యం అందకుండా చేశారని.బి ఆర్ ఎస్ పాలనలో పిడిఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేయడం ద్వారా రైస్ మిల్లర్లు ధనవంతులయ్యారు అని వారు దానిని కిలోకు రూ.10కి సేకరించి, నాణ్యమైన బియ్యంగా తిరిగి మిల్లింగ్ చేసి, బిఆర్ఎస్ హయాంలో కిలోకు రూ.30కి విక్రయించారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ ఆహార భద్రత సంస్థ తరపున రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ఇప్పుడు ప్రతి ఒక్క రేషన్ కార్డుదారుల కుటుంబాలు చక్కగా వండిన బియ్యాన్ని తినగలగాలి అని ఉద్దేశం తో ఈ సన్న బియ్యం పథకం ప్రారంభించారు అని అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడనీ రాష్ట్రంలో మైలురాయని కాంగ్రెస్ ప్రభుత్వం 1982 లో కోట్ల విజయభాస్కర రెడ్డి ప్రభుత్వంలో రేషన్ కార్డు దారులకు కిలో బియ్యం రూ.1.90 అందజేశారు అన్నారు 1983లో ఎన్.టి. రామారావు గారు, 2004 లో వైస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన కిలోకు రూ.2 బియ్యం పథకం, తరువాత 2014 వరకు రూ.1 బియ్యం పథకం, రాష్ట్రంలో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కొనసాగించింది అన్నారు. తర్వాత ఏ ప్రభుత్వం చేపట్టని పని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టి అర్హులైన పేదలందరికి సన్న బియ్యం పథకం తో ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా పంపిణి చేస్తున్నారు అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, ఎల్లేష్ యాదవ్, తూము కొండల్, కాస నర్సింహా యాదవ్, బి. ప్రభాకర్, మల్లేష్ యాదవ్, జోజమ్మ, నర్సింహా చారి, ఎండీ నయీమ్, మైసయ్య యాదవ్, శేషుపాల్ సింగ్, బాణాల వెంకటేష్, కర్రేమ్మ తదితరులు పాల్గొన్నారు

# 332 మండలాల్లో తీవ్ర నీటి కొరత



అమరావతి : వేసవి తీవ్రతతో రాష్ట్రంలో దాదాపు సగం మండలాలు తీవ్ర నీటి కొరత ప్రమాదాన్ని ఎదుర్కోనున్నాయి. దీనిపై ఇప్పటి వరకూ యాక్షన్ ప్లాను పూర్తికాలేదు. వెంటనే రోజువారీ పరిస్థితుల నివేదిక (డైలీ సిచ్యుయేషన్ రిపోర్ట్-డిఎస్ఆర్) రూపొందించి పంపించాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. అలాగే వేసవి యాక్షన్ ప్లాను నివేదిక వచ్చిన వెంటనే ఏయే పనులు చేపట్టాలనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని, అత్యవసరం, అవసరం అనే రెండు పద్ధతుల్లో స్పష్టమైన నివేదిక ఉండాలని సూచించింది. రాష్ట్రంలో 679 మండలాలు ఉండగా, 332 మండలాలు నీటి కొరతను ఎదుర్కొంటాయని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మండలాల పరిధిలో 3,549 నివాస ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటారనీ తేల్చింది. ఈ సమస్యను పరిష్కరించడంతో పాటు తాగునీటికి ఇబ్బంది లేకుండా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే దానికి సంబంధించి నిధులు వినియోగంపై స్పష్టత రావాల్సి ఉందని కలెక్టర్లు చెబుతున్నారు. ప్రస్తుతం నీటి కొరత ఇబ్బందులున్న మండలాల పరిధిలో తక్షణమే 1,611 బోర్లను రిపేర్లు చేయాల్సి ఉంది. భూగర్భ జలాలు తగ్గిన నేపథ్యంలో మరో 1,097 బోర్లను మరింత లోతుకు వేయాల్సి ఉంది. దీనిపై నివేదికను కలెక్టర్లు ప్రభుత్వానికి పంపించినా నిధుల వినియోగంపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వనట్లు తెలిసింది. వీటితోపాటు 56 సమ్మర్ స్టోరేజీ (ఎస్ఎస్) ట్యాంకులను నింపాల్సి ఉంది. ఈ నీటిని ఎలా నింపాలనే అంశంపై అధికారుల్లో కొంత ఆందోళన ఉంది. ఏప్రిల్ రెండోవారంలో తాగునీ టి చెరువులను నింపేందుకు నీటిని వదలాల్సి ఉంది. అప్పటికి ఎంత మొత్తం నీటిని వదులుతారు, ఎన్ని చెరువులు నింపుతారు అనే అంశంపై జలవనరులశాఖ నుండి నివేదిక తయారు చేసినా నీరు ఎంతవరకు అందుబాటులో ఉంటుందనే అంశంపై స్పష్టత రావడం లేదని జలవనరులశాఖ అధికారులు తెలిపారు. ఇప్పటికి కొంత చెరువులు నింపామనీ, 60 రోజులకు సరిపడే విధంగా నీటిని నింపాలని ఆదేశాలు ఉన్నా 70 శాతం మాత్రమే పూర్తి చేశామని చెబుతున్నారు. మరోవైపు గ్రామీణ తాగునీటి సరఫరాకు సంబంధించి రూ.930 కోట్ల వరకూ విద్యుత్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని చెల్లించాల్సి ఉంది. ఇప్పటికే స్కీములకు విద్యుత్‌శాఖ అధికారులు నోటీసులు పంపిస్తున్నట్లు తెలిసింది.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### ఎస్సై కొట్టే ప్రసాద్



కమాన్ పూర్ఏప్రిల్ 2: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠ శాలలో సైబర్ జాగ్రత్త దివాస్ ప్రోగ్రాం సందర్భంగా కొట్టే ప్రసాద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఏదైనా ప్రమాదం జరిగిన అపాయం జరిగిన 100 నెంబర్ కు డయల్ చేయాలని అలాగే గ్రామాల ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే నేరుగా 100 నెంబర్ పోలీస్ స్టేషన్కు ఫోన్ చేయాలని అన్నారు. పాఠశాలల్లో కళాశాలలో వ్యూ టీజింగ్ కు పాటుపడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. వాహనాలు నడిపి సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటించాల ని పేర్కొన్నారు. గంజాయికి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ టి బాబు కానిస్టేబుల్స్ శంకర్ సరిత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం

- ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు..
- అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించదు..
- చెల్పూర్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే గం





జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధిఏప్రిల్ 02: రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు బుధవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం పీఏసీఎస్ కార్యాల యం నుండి బస్టాండ్ కూడలిలోని గాంధీ విగ్రహం వరకు పాదయా త్రగా చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.

## శ్రీరామనవమికి 5564 అందజేసిన మాజీ ఎంపిటిసి..



కమాన్ పూర్ ఏప్రిల్ 2. : ఈనెల 6న కమాన్పూర్ మండల కేంద్రంలో జరిగే శ్రీరామనవమికి మాజీ ఎంపీటీసీ సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి 5564 విరాళము అందజేశారు. కమాన్ పూర్ గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో జరగబోయే కల్యాణోత్సవంలో భాగంగా హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు జంగపల్లి అజయ్ గారికి సుందరం ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య చేతుల మీదుగా ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి 5564/- రూపాయలు విరాళంగా బుధవారం అందజేశారు. ఏ కార్యక్రమం చేసిన సుందరం ఫౌండేషన్ సంస్థ తమ వంతు బాధ్యతగా సాయం అందించడం జరుగుతుందని ఫౌండర్ బోనాల వెంకటస్వా మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వాములు చేసి శ్రీరాములవారికి సేవ చేసే భాగ్యం కలిగించినందుకు హనుమాన్ సేవా సమితి అధ్యక్షులకు మరియు సభ్యులకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి ధన్యవా దాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవాసమితి గౌరవాధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి సత్యం, జంగపల్లి శ్రీనివాస్, దేవునూరి చంద్రమౌళి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ లో చలివేంద్రం ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ వి,వి నరసింహారెడ్డి అర్బన్ సీఐ రాజగోపాల్

బద్వేలు: బద్వేల్ పట్టణంలో కూరగాయల మార్కెట్ దగ్గర బుధవారం బలిజ సంఘ సేవ సమితి ఆధ్వర్యంలో నూతన చలివేంద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మున్సిపల్ కమిషనర్ వాకమళ్ల నరసింహారెడ్డి బద్వేల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బలిజ సంఘనీ అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య కార్యదర్శి కొంకుల వెంకటరమణ ఉపాధ్యక్షులు కొర్రపాటి సురేంద్ర పెరుగు వెంకటన్న బలిజ సంఘం మాజీ అధ్యక్షులు డివి వెంకటేశ్వర్లు టిడిపి సీనియర్ నాయకులు సింగసాని బుజ్జి జనసేన నాయకులు మురళి రాయల్ చిన్ని సుబ్బారావు నాగార్జున తోట రాము ప్రశాంత్ మొదలైన వారు పాల్గొన్నారు